

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 5 | జనవరి | 2026 ◆ పేజీలు : 3

## గరుడ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జనవరి 04(ప్రజా జ్యోతి)** పట్టణంలోని జీవి మాల్ పక్కన ఏర్పాటు చేసిన గరుడ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి రోజురోజుకు అభివృద్ధి చెందుతుందంటే చాలా సంతోషంగా ఉందని, వ్యాపార విషయంలో సత్తుపల్లి ముందు ఉంటుందని,దీని ద్వారా కొంత మేరకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆనందం వ్యక్తం చేశారు. వినియోగదారులకు క్వాలిటీ గల ఆహారం అందించి, మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక క్యాంప్ కార్యాలయం పక్కన ప్రముఖ న్యాయవాది కురిసెట్టి శ్రీధర్ వారి నివాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు కొందరు ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




# సంపద కోసమే... వెనుజులా పై దాడి

- -అమెరికా వైఖరిపై దేశ వ్యాప్త నిరసనలు
- -కార్పొరేట్ల కోసమే ఎన్ఆర్ జిఈఎస్ లో మార్పు
- -సభకు వెళ్లకపోతే రాజీనామా చేయాల్సిందే
- -18న చారిత్రిక సభ
- -మీడియా సమావేశంలో సిపిఐ నేత నారాయణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** సంపద కోసమే అమెరికా వెనుజులా పై దాడి చేసిందని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వాలపై ట్రంప్ దాడి చేయటాన్ని యావత్ ప్రజలు ఖండించాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా కె.నారాయణ కోరారు. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు పస లేనివని వెనుజులాలోని ఆయిల్ సంపదను తమ వశం చేసుకునేందుకే ట్రంప్ వెనుజులా అధ్యక్షున్ని, ఆయన భార్యను బంధీలుగా చేశారన్నారు. ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ వెనుజులాలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వం ఉందని చర్చించే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా ట్రంప్ ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. గతంలో అణు ఆయుధాల పేరు చెప్పి ఇరాక్పై దాడి చేసి సద్దాం హుస్సేనన్ను చంపేశారని ఆ తర్వాత అణు ఆయుధాల గురించి ఎందుకు వెల్లడించడం లేదని నారా య ణ ప్రశ్నించారు.వెనుజులాపై దాడి భారత దేశానికి నష్టమని దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఆయిల్ ఎగుమతిని అడ్డం పెట్టుకుని భవిష్యత్తులో అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశాలపై విదేశీ శక్తులు దాడి చేసే హక్కు లేదన్నారు.బిజెపి,గాంధీ,నెహ్రూలను చరిత్ర నుండి చెరిపివేయాలని చూస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే కమ్యూనిస్టులు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేయడం వెనక కుట్ర దాగి ఉందని ఆరోపించారు.గాంధీజీని భౌతికంగా చంపేసిన సంఘ్ పరివార్ అనుకూలురు ఇప్పుడు

మిగతా 2 లో...

# విధి నిర్వహణలో మానవత్వం



- దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్
- 75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా విధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. టీ కొట్టు మహిళ

మిగతా 2 లో...

# ఖమ్మం జర్నలిస్టుల ఐక్యతకు మరింత బలం

- -టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్- 2843) నగర కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- -యూనియన్ కార్యాచరణపై విస్తృత చర్చ
- -ఏకగ్రీవంగా కొత్త బాధ్యతల ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్ ) హెచ్ 2843 ఖమ్మం నగర కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో, స్థానిక బైపాస్ రోడ్ కార్యాలయం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో యూనియన్ కార్యాచరణ, సభ్యుల సమస్యలు,జర్నలిస్టుల హక్కులు,భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.పలు కమిటీలకు ఏకగ్రీవ ఎన్నిక సమావేశానంతరం వివిధ విభాగాలకు సంబంధించిన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వీడియో గ్రాఫర్ అధ్యక్షులుగా అమరబోయిన ఉపేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులుగా గంటెల కుమార్, టీబీజేపి నగర అధ్యక్షునిగా వెంకట్, ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా ఆంతోటి శ్రీనివాస్ ను సభ్యులు ఎన్నుకున్నారు.త్వరలో పూర్తిస్థాయి కమిటీల ప్రకటన త్వరలోనే అన్ని విభాగాలకు

మిగతా 2 లో...

## మానికల కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించినా ముప్వా



**వేంసూరు జనవరి 4 ప్రజాజ్యోతి :** లచ్చన్న గూడెం గ్రామంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన మానికల కృష్ణయ్య కుటుంబాన్ని పరమర్శించి వారికి మనోధైర్యాన్ని తెలిపిన ముప్వా విజయ్ బాబు (తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్).ఇ కార్యక్రమంలో బీమవరం గ్రామ సర్పంచ్ రమేష్ లచ్చన్నగూడెం స్థానిక నాయకులు గజ్జెల్లి. కోటయ్య, పాకాలపాటి. రామారావు, పత్తేపరపు.గోపాలరావు, యాతం. బాబు,ఇమ్మడి. మల్లేశ్వరావు, మామిళ్ళ. మల్లయ్య, ఇమ్మడి.పుల్లయ్య,కోటమర్తి. సుజాత, నాగవేంకటేశ్వరావు, ఇమ్మడి. సత్యనారాయణ, రాయల. రాము,అల్లాడి. మురళి, పొట్రూ. పుల్లరావు, నాగల్ల. రామకృష్ణ, పాత్తేపరపు . సత్యనారాయణ, వెంకటేశ్వరావు, ఇమ్మడి. పెద్ద రామానర్సింహారావు, పురేటి. నరసింహారావు,తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బీసీ వర్గాలను చైతన్య పరచడమే మా లక్ష్యం

**ఆర్ ఎల్ డి నేత కే దిలీప్ కుమార్.**

**బీసీ జేఏసీ నేత నరగోని.**



**కారేపల్లి, జనవరి4, ప్రజా జ్యోతి:** విద్యార్థుల భవిష్యత్తే మా ఆశయంగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర లోకల్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిల్వాయి దిలీప్ కుమార్, బిసి జేఏసీ తెలంగాణ చైర్మన్ నరగోని అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపాలిటీ ఎన్నికలు, జెడ్పిటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రీయ లోక్ దళ్ పోటీ చేస్తుందని ప్రకటించారు. అదేవిదంగా "లక్ష్యం కోసం లక్ష సైన్యం" అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తెలంగాణలో తక్షణమే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం కింద ఒక లక్ష మంది యువతను నియమించి, రిటైర్డ్ ఆర్మీ అధికారుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ, శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా, సమాజంలో అవినీతిని నిర్మూలించడం, యువతకు ఉపాధి కల్పించడం, యువ సాధికారత, నైపుణ్య మంత్రిత్వ శాఖ సమన్వయంతో నైపుణ్య శిక్షణ అందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. వెనుకబడిన తరగతులకు (బీసీలకు) చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను, ముఖ్యంగా రైతుల సంక్షేమానికి సంబంధించిన హామీలను, పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోగా రైతులు, వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి భద్రాద్రి కొత్తగూడెం చైర్మన్ ప్రసాద్ కొత్తగూడెం ఆర్ ఎల్ డి అధ్యక్షులు సతీష్, భువనగిరి అధ్యక్షులు బీరప్ప, శ్రీ జానీ, డి వై గిరి, ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్,నరసింహారావు, జి. వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి లో రూ.2లక్షల విలువ చేసే నల్ల బెల్లం, పట్టిక నాటు సారా పట్టివేత



**పాలేరు ఆర్.సి జనవరి 4 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలోనికూసుమంచి మండలం కోక్యాతండా వద్ద సుమారు రెండు లక్షల విలువైన నల్ల బెల్లం, పట్టిక, నాటు సారాను, వాటిని రవాణా చేస్తున్న ఆటోను నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా నాయకన్ గూడెం గ్రామానికి చెందిన చెందిన వంకాయల జనార్ధన్, ధనలక్ష్మి, కోక్యాతండా కు చెందిన బానోత్ నరేష్ పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న కేశ్వపురం సర్పంచ్

**కేశ్వపురం గ్రామంలో శరవేగంగా అభివృద్ధి పనులు**

**కేశ్వపురం గ్రామ సర్పంచ్ బానోత్ మమత శంకర్ నాయక్**







**పాలేరు ఆర్.సి జనవరి 4 ప్రజా జ్యోతి** నూతన సర్పంచులు కొలువుతీరిన పట్టుమని పది రోజులు కూడా కాక మునుపే కూసుమంచి మండల పరిధి లోని కేశ్వపురం గ్రామపంచాయతీ పరిధిలోని చింతల్ తండా దేవుడు తండా గ్రామాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు. అంతేకాకుండా కూసుమంచి మండలంలో పరిధిలోని కేశపురం గ్రామంలో సర్వం సుందరంగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. సాధారణంగా ఏ పంచాయతీ కైనా సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎవరైనా సరే కొంత కాలం పాటు గ్రామ సమస్యలను అధ్యయనం చేసుకొని కొత్త విరామం తీసుకున్న తర్వాత ఒక ప్రణాళిక ప్రకారం పనులు నిర్వహిస్తుంటారు. కానీ సర్పంచ్ గా గెలిచిన గత నెల 22న పదవీ బాధ్యతలు స్వీకరించిన కేశ్వపురం గ్రామ సర్పంచ్ బానోత్ మమతా శంకర్ నాయక్, ఉప సర్పంచ్ బెల్లం మాధవి రామారావు బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుండే పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. తన భర్త అయిన బానోత్ శంకర్ నాయక్ సూచనతో పాలకమండల సభ్యులు 1.వార్డు గుగులోత్. సైదమ్మ, 2వ వార్డు వడిత్య. శంకర్ ,3వ వార్డు బెల్లం మురళి, 4వ వార్డ్ ధరావత్ బావు సింగ్, 5వ వార్డు వడ్డంపుల్ల వీరయ్య, 6వ వార్డు బెల్లం మాధవి, 7వ వార్డు భానోత్ సౌందర్య , 8వ వార్డు ధరావత్ రాంబాబుగ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గ్రామ పంచాయతీ సిబ్బందిఆధ్వర్యంలో మా గ్రామ పంచాయతీ పరిధిలోని కేశ్వపురం, దేవుని తండా, చింతల తండా గ్రామాలలో నెలకొన్న సమస్యలను త్వరతగతిన ఆమె పరిష్కరిస్తున్నారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఆ పరిశ్రుత్తంగా ఉన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలు అంతర్గత రహదారుల సమస్యలపై ఆమె ప్రధానంగా దృష్టి సాదించారు. ఈ క్రమంలో నీటి సరఫరా లోని వాటర్ ట్యాంక్ దగ్గర వాల్ రిపేర్లు, మరమ్మతులు, అంతర్గత రహదారి మరమతులను పనులు గ్రామపంచాయతీ నిర్వరామంగా పనులను పూర్తి చేస్తున్నారు . ఈ సందర్భంగా సర్పంచి మమత శంకర్ నాయక్ మాట్లాడుతూ పంచాయతీ ప్రజలు తనపై నమ్మకం ఉంచి తనను గెలిపించిన విషయం తాను అనునిత్యం గుర్తుపెట్టుకుంటానని ఆమె అన్నారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి తన లక్ష్యమని పంచాయతీలో వార్డుల వారిగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికనగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో మా గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించి త్వరగా నిధులు విడుదల అయ్యేలా చూసి అభివృద్ధి పనులు కూడా సకాలంలో చేపడతానని ఆమె తెలిపారు.

## సంపద కోసమే వెనుజులా పై దాడి

(మొదటి పేజీ తరువాయి...)

గాంధీ పేరు మార్చారన్నారు. 40 కుటుంబాల కోసం 28 లక్షల కోట్ల రూపాయల రాయితీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 85 కోట్ల మందికి 10 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు జంకుతుందని ఆయన తెలిపారు. 40 శాతం రాష్ట్రాలు భరించడం సాధ్యం కాదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేశాయని తెలిపారు. జీఎస్టి రూపంలో దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్ఆర్ఈజిఎస్ పథకం మార్పును ఉపసంహరించుకోవాలన్నారు.చంద్రబాబు నాయుడు సమర్థింపుతో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని దెబిరించడం సరికాదని నిధుల కోసం డిమాండ్ చేయాలన్నారు. మూసీనది కలుషితంపై వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిపిఐ ఆందోళన చేసిందని మూసీ ప్రక్షాళన ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.శాసన సభను బైకాట్ చేసిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను చర్చించకుండా వేతనాలు పొందటం ఎలా సాధ్యమవుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంచాయతీ తగదని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించాలని కోరారు.పోలవరం,బసకచర్ల సాధ్యం కాదని చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిల గురుశిష్యుల కథ ముగిసిందన్నారు. తెలంగాణకు ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామాలను వదిలివేయాలని దీని వల్ల రెండు రాష్ట్రాలకు నష్టం లేదన్నారు.జనవరి 18న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చారిత్రిక సభ జరుగుతుందని నారాయణ తెలిపారు. లక్షలాది మందితో జరిగే ఈ సభలో దేశ విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారని 15 రోజుల పాటు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సభలు, సమావేశాలు, సదస్సులు జరుగుతాయన్నారు.కమ్యూనిస్టులు పురోగమించక తప్పదని మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయడం, సిద్ధాంతాన్ని కనుమరుగు చేయడం ఎవరి తరం కాదన్నారు.మతోన్మాదులకు కమ్యూనిస్టులంటే భయమని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భూ పంపిణీ జరిగిందని, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జర్నలిస్టుల ఐక్యతకు మరింత బలం



(మొదటి పేజీ తరువాయి...)

సంబంధించిన పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించనున్నట్లు యూనియన్ నాయకత్వం వెల్లడించింది. కొత్త కమిటీలతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరింత దూకుడుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ , టిబిజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, వెలుగోటి వెంకట్ , కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా,మల్లెల శిల్ప,కుంభం రవికుమార్,గౌరవరపు జగదీష్,దుంపటి సందీప్,రమేష్,మందాడపు మనోహర్, సంతోష్, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మానవత్వం

(మొదటి పేజీ తరువాయి...)

సమాచారం_ _ _ వెంటనే స్పందన వైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అనూహ్య స్పందన సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు.అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్ లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ కి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.సూపరింటెండెంట్ అలర్ట మెరుగైన వైద్యం డాక్టర్ నరేందర్ గారు వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.పోలీస్ శాఖకు సమాచారం_ _ _ వివరాల సేకరణ వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఇచ్చి,ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.ప్రజల ప్రశంసలు గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని ,ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు. ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి.ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# భారత గడ్డపై సీపీఐ నూరేళ్ల చరిత్ర

- 18న ఖమ్మంలో జరిగే సభను జయప్రదం చేయండి. సీతామహాలక్ష్మి
- శతాబ్ద కాలపు పోరాటాల జ్ఞాపకాలతో శత జయంతి ఉత్సవాలు. సింగు నరసింహారావు






**పాలేరు ఆర్.సి. జనవరి 04 ప్రజా జ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పుట్టి భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. సీతామహాలక్ష్మి నేతృత్వంలో సత్తుపల్లి లో ప్రారంభమైన సీపీఐ జిల్లా ప్రచార జాతా ఆదివారం కూసుమంచి మండలానికి చేరింది. ఈ సందర్భంగా కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం సెంటర్ లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీత మహాలక్ష్మి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రలో అలుపెరగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు, దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కమ్యూనిస్టులపై మతోన్మాద దాడులు పెరిగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. అనంతరం ప్రచార జాత మండలంలోని గైగోళ్లపల్లి, లాల్ సింగ్ సింగ్ తండా, సంధ్య తాండ మీదుగా తిరుమలయపాలెం మండలానికి చేరుకుంది. గైగోళ్ళపల్లి లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్నరసింహారావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉందని, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి పేద ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి భూమి లేని నిరుపేదలకు వందల ఎకరాల భూమిని పంచి ఇచ్చిన ఘనత ఉందన్నారు. పోరాటాల ఖిల్లాగా పేరు పొందిన ఖమ్మం గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ద కాలపు పోరాటాల జ్ఞాపకాలతో శత జయంతి ఉత్సవాల ముగింపు సభ జరుగుతుందని, ఈ సభకు వేలాదిగా గ్రామ, గ్రామాన సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కత్రోజు పాండు రంగాచారి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షులు వీరన్న నాయక్, నాయకులు జిల్లా నాగరాజు, చెరుకుపల్లి మల్సూరు, గుండెపంగు మధు, జిల్లా రంగమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం అయినంపూడి

- వీధిలైట్లు ఏర్పాటు చేపించిన సర్పంచ్,వార్డు మెంబర్





**సత్తుపల్లి జనవరి04(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీలో గల సాయి నగర్ కాలనీలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంత, 5వ వార్డ్ మెంబర్ మేకా సతీష్ రెడ్డి స్థానిక సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేపించి,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఏరి,కోరి అభివృద్ధి కోసం మమ్మల్ని ఎన్నుకొని ఓటు వేశారు కాబట్టి,వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత కూడా మా పాలకవర్గానికి ఉందని, ఏ ఇబ్బంది ఉన్న కచ్చితంగా సంప్రదించండి, అభివృద్ధి చేసి చూపిస్తాము. మా పాలకవర్గం మొత్తం సమస్యలు లేని కొత్తూరు గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని, అభివృద్ధిలో కచ్చితంగా ముందు ఉంచుతామని, ఏకాభిప్రాయంతో ముందుకి నడుస్తామని తెలియజేశారు. ఆయన వెంట కోటేశ్వరరావు, ఏడుకొండలు,బృందావన సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన:తల్లాడ ఎస్సై



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా తల్లాడ పోలీసుల ఆధ్వర్యంలో తల్లాడలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో జనవరి 1 నుంచి 31 వరకు ప్రభుత్వం రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వేగం,మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వాడకం, త్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదాలకు కారణాలని హెచ్చరిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్, సిగ్నల్స్, వేగ పరిమితి, సరైన డాక్యుమెంట్లు తప్పనిసరి అని, ప్రతి పౌరుడు నియమాలు పాటించడమే కాకుండా, రోడ్డుపై ఇతరుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

## నీటి సంపులో పడి ఓలేటి వెంకటరమణ మృతి



**సత్తుపల్లి జనవరి04(ప్రజా జ్యోతి ):** ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సోదరా డాన్స్ అకాడమీ యజమాని ఓలేటి వెంకటరమణ (60) ఇంటిలో ఎవరు లేని సమయంలో నీటి సంపు పై ఉన్న మూత తొలగించే క్రమంలో బోర్లగా నీళ్లలో పడిపోయినాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి అతను తలకరిందులుగా పడిపోవడంతో వెంటనే 108 కి సమాచారాన్ని అందించారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు సిపిఆర్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా కూడా ఉపయోగం లేకుండా అయి మృతిచెందినాడు. మృతుడు జీవనోపాధి కోసం రామాలయం పక్కన, ఇండియన్ ఆయిల్ బంకు పక్కన చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య,ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## నవశకం ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులను ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో నవ శకం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సన్మానం పొందిన వారిలో మీనవోలు సర్పంచ్ కోట కన్నమ్మ, ఎర్రుపాలెం సర్పంచ్ అశ్వని, ఇనగాలి సర్పంచ్ గొల్ల మందల అనసూయమ్మ బనిగండ్లపాడు సర్పంచ్ జయరాజ్ విద్యానగరం సర్పంచ్ వజ్రమ్మ రేమిడిచర్ల సర్పంచ్ స్టాలిన్ తదితర సర్పంచులను సన్మానించారు ఈ కార్యక్రమంలో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలపాటి పుల్లారావు నవశకంఎర్రుపాలెం మండలం ఇన్చార్జి మారబత్తుల మోహన్ రావు , నవశకం ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు ,ఎంఆర్పిఎస్ నాయకులు శ్యామ్ మాదిగ, కిషోర్, సురేష్, మరియు వెంకయ్య ఏసు పాదం, వీరయ్య ఏడుకొండలు తదితర పెద్దలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతుల దరఖాస్తుల స్వీకరణ

- డా విజేత వేల్పుల, జిల్లా సంక్షేమ అధికారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులు- సకలాంగులు మరియు దివ్యాంగులు- దివ్యాంగులు వివాహం చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం వివాహ ప్రోత్సాహక బహుమతి కింద 1,00,000 (ఒక లక్ష రూపాయలు)మంజూరు చేయబడుతాయని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి వేల్పుల విజేత తెలియచేసారు.వివాహం చేసుకున్న జంటలు వివాహం చేసుకున్న తేదీ నుండి సంవత్సరం లోపు http://tgepass.cgg.gov.in అను ప్రభుత్వ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తు ఒరిజినల్ మరియు సంబంధిత జిరాక్స్ పత్రాలు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కొత్త కలెక్టరేట్ వారి కార్యాలయం రెండవ అంతస్తు ఎస్ 31 వివిపాలెం ఖమ్మం నందు సమర్పించ వలెను .తదుపరి అట్టి దరఖాస్తులను పరిశీలించి వారి అర్హతను బట్టి సదరు విచారణ అనంతరము నిధులు వచ్చిన వెంటనే నేరుగా బ్యాంక్ అకౌంట్కు జమ చేయబడును ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి ఖమ్మం కార్యాలయం నందు సంప్రదించగలరు.ఇట్టి అవకాశాన్ని దివ్యాంగులు అందరూ ఉపయోగించుకోవాలని, దీనికి సీలింగ్ లేదని అర్హత ఉన్న ఎంతమంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీమతి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియచేసారు.

## మృతుని కుటుంబానికి అండగా

- ఏబీఎం తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘస్తులు మరియు గ్రామస్తులు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో కొత్తపల్లి స్వామి అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందగా మృతుని యొక్క కుటుంబానికి స్థానిక ఏబీఎం చర్చి సంఘస్తులు మరియు గ్రామస్తులు స్వామి మరణ వార్త విని మేము సైతం అంటూ ముందుకు వచ్చి దాదాపు 60,000 రూపాయలు మరియు 1 క్వింటా బియ్యాన్ని కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో తిరువూరు మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామి దాస్ మాజీ జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి సీనియర్ ఉపాధ్యాయులు బొబ్బిళ్ళ పాటి రమేష్ బాబు సీనియర్ ఫిజిక్స్ అధ్యాపకులు కొత్తపల్లి ఉదయ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలపాటి బాబురావు కొత్తపల్లి ప్రశాంత్ నందిగం సందీప్ కొత్తపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

